
# వెన్నెల వాన

జ్యోత్స్న

ఇంటికి వస్తూనే చేతిలోని బ్రీఫ్‌కేసు పక్కన పడేసి, సోఫాలో వెనక్కి వాలిపోయాడు మాధవ్. ఆరోజు ఎందుకో చాలా అలసటగా, విసుగ్గా ఉంది మాధవ్‌కి. హరిత ఇంకా వచ్చినట్లు లేదు. పిల్లలు ఎవరి గొడవలో వాళ్ళున్నారు.

''సరూ! కొంచెం మంచినీళ్లు తెచ్చి పెట్టమ్మా'' పిలిచాడు మాధవ్.

రెండు నిముషాల తరువాత సరూ తన గదిలో నుండి బయటకు వచ్చింది. ఫ్రిజ్‌లో నుండి వాటర్ బాటిల్ తీసి తండ్రికందించి ''తొందరగా తీసుకోండి డాడీ! నాకింకా చాలా హోమ్ వర్క్ వుంది'' అంటూ మళ్లీ తన గదిలోకి పరుగెట్టింది.



చల్లటి మంచినీళ్లు గొంతులోకి దిగాక కొంచెం ప్రాణం లేచి వచ్చినట్లయింది మాధవ్‌కి. లేచి టివి ఆన్ చేసాడు. ఏదో పాత సినిమాలో పాట, ''ఆకాశ వీధిలో అందాల జాబిలి ఒయ్యారి తారను చేరి సయ్యాటలాడెనే'' బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ హోరే తప్ప దానిలోని మాటలేమిటో అర్థం కాని పాటల మధ్య, డాన్స్ పేరుతో రకరకాల ఎక్సర్‌సైజులు చేస్తూ శరీరాన్ని హింసపెట్టే నాయికానాయకులు గానీ, పిచ్చికేకలు, వెర్రికూతలు గానీ లేని ఆ పాట చిత్రీకరణ చూస్తుంటే ఎంతో హాయిగా, రిలీఫ్‌గా అన్పించింది మాధవ్‌కి. తానే వెళ్లి ఆ వెన్నెల్లో డాబామీద విహారం చేసి వచ్చినట్లుగా అన్పించిందతనికి.

స్వతహాగా మాధవ్ భావుకుడు. మంచి పుస్తకాలు చదవటమన్నా, కథలూ, కవిత్వం వ్రాయటమన్నా మాధవ్‌కి ఎంతో ఇష్టం. సంగీతంలో కూడా ప్రవేశముంది. కాళిదాసు, శ్రీనాథుడు, దేవులపల్లి, కీట్స్, వర్డ్స్ వర్త్ రచనలను ఎంతో

ఇష్టంగా చదివేవాడు. కానీ వాటికి విలువా, గుర్తింపూ లేని ఈ రోజుల్లో, ఈ పోటీ ప్రపంచంలో, కంప్యూటర్ యుగంలో తానూ ఒక సమర్ధుడైన వ్యక్తిగా, సంపాదనా పరుడైన ఉద్యోగిగా, భర్తగా, తండ్రిగా ఎదగాలంటే సాఫ్ట్‌వేర్ రంగాన్ని ఆశ్రయించక తప్పలేదు మాధవ్‌కి.

మాధవ్ భార్య హరిత కూడా ఆధునిక భావాలున్న మహిళ. ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు చేసిన హరిత తానే స్వయంగా ఒక బొటిక్ నడుపుతోంది. నిరంతరం దాని అభివృద్ధికి పాటుపడటం, ఆ రంగంలో మిగిలిన వారితో పోటీ పడటంతోనే ఆమెకు రోజంతా గడిచిపోతూ ఉంటుంది.

''ఏమండీ! ఎంతసేపయింది వచ్చి. ఇంకా బట్టలు కూడా మార్చుకోలేదా? హాట్‌పాక్‌లో ఇడ్లీలు పెట్టాను, తినకపోయారా?'' అనే హరిత పలకరింపుతో ఆలోచనల్లోంచి బయటపడ్డాడు మాధవ్. మౌనంగా టిఫిన్ చేసి, గదిలోకెళ్లి మంచం మీద వాలిపోయాడు.

''ఏదో సంగీత సాహిత్యాల మీద అభిమానంతో తన కూతురికీ, కొడుక్కి స్వరాళి, విరించి అని పేర్లు అయితే పెట్టుకోగలిగాడు కానీ సుస్వరబద్ధమైన ఒక మంచి పాట విని, చక్కటి భావ కవిత్వం చదివి ఎన్నాళ్లైంది? కనీసం తనూ, హరితా తీరిగ్గా మనసు విప్పి, మాట్లాడుకుని ఎన్ని రోజులైంది? ఎందుకు ఈ లైఫ్ ఇంత రొటీన్‌గా తయారైంది?'' అశాంతిగా పక్కమీద అటూ ఇటూ కదిలాడు మాధవ్.

భర్త మూడీగా ఉండటం గమనించిన హరిత ''ఏంటండీ అలా వున్నారు? ఆఫీసులో ఏదైనా సమస్యా?'' అనడిగింది.

''అదేం లేదు హరితా! ఎందుకో ఈ మధ్య జీవితం చాలా రొటీన్‌గా విసుగ్గా అనిపిస్తోంది. ఉదయం లేచిన దగ్గర నుండీ హడావిడిగా ఉరుకులు పరుగులు పెడుతూ ఆఫీసుకెళ్లడం, గానుగెద్దులా చాకిరీ చెయ్యటం, నిద్రలో కూడా మర్నాటి గురించి ఆరాటపడటం, కేవలం సంపాదించే యంత్రాల్లా పనిచేస్తున్నామే తప్ప మనం అసలు జీవిస్తున్నామా అన్పిస్తోంది నాకు'' కొంచెం ఆవేదనగా అన్నాడు మాధవ్.

భర్త మనస్తత్వం గురించి బాగా తెలుసు హరితకు. అతను కోరుకునే జీవితమేంటో కూడా బాగా తెలుసు ఆమెకు. ''అయితే ఏం చేద్దామంటారు?'' అడిగింది హరిత.

''లైఫ్‌లో కొంచెం ఛేంజ్ కావాలోయ్. ఓ వారం రోజులు సెలవుపెట్టి ఎటైనా వెళ్లి వద్దాం'' అన్నాడు మాధవ్. ''అమ్మో వారమే! పిల్లల స్కూళ్లూ, పరీక్షలూ, మరి నా బొటిక్ సంగతి'' అంది హరిత.

''అవన్నీ ఎప్పుడైనా ఉండేవే కదా! నాకెందుకో మనం జీవితంలో చాలా మంచి అనుభూతుల్ని కోల్పోతున్నాం అనిపిస్తోంది. కావాలంటే నేను వెళ్లి పిల్లల స్కూల్లో పర్మిషన్ తీసుకుంటాలే. నువ్వు నీ బొటిక్‌ని ఈ వారం రోజులు ఎవరికైనా అప్పజెప్పు'' అన్నాడు మాధవ్.

భర్తమాట కాదనలేకపోయింది హరిత. నిజానికి ఆమెకి కూడా ఈ రొటీన్ లైఫ్‌నుండి కాస్త రిలీఫ్ కావాలని అన్పిస్తోంది. ''అయితే ఎక్కడికెళదాం మరి'' అడిగింది.

''ముందు అమ్మా నాన్నల దగ్గరకి. తరువాత అటునుంచి ఎటైనా వెళదాం'' అన్నాడు మాధవ్.

హరిత పిల్లలతో ప్రయాణం విషయం చెప్పగానే వాళ్లు ఆనందంతో ఎగిరి గంతులు వేసారు. ''అలాగే మమ్మీ! మనం రేపే బయలుదేరదాం. మేము బట్టలు సర్దేసుకుంటాం'' అన్నారు ఉత్సాహంగా.

''అదేం లేదు హరితా! ఎందుకో ఈ మధ్య జీవితం చాలా రొటీన్‌గా విసుగ్గా అనిపిస్తోంది. ఉదయం లేచిన దగ్గర నుండీ హడావిడిగా ఉరుకులు పరుగులు పెడుతూ ఆఫీసుకెళ్లడం, గానుగెద్దులా చాకిరీ చెయ్యటం, నిద్రలో కూడా మర్నాటి గురించి ఆరాటపడటం, కేవలం సంపాదించే యంత్రాల్లా పనిచేస్తున్నామే తప్ప మనం అసలు జీవిస్తున్నామా అన్పిస్తోంది నాకు''

* * *

ఏ కబురూ లేకుండా హఠాత్తుగా దిగిన కొడుకూ, కోడల్నీ చూసి ఆశ్చర్యంతో పాటు ఆనందం కూడా కలిగింది శాంతమ్మకి. పిల్లలను ఆప్యాయంగా దగ్గరకి తీసుకుంది. ''ఏమ్మా! హరితా.. ఎలా వున్నావ్?'' అంటూ పలకరించింది.


హరిత అత్తగారింటికి రావటం ఇది రెండోసారి. కాపురానికి వచ్చిన కొత్తలో అంటే పదేళ్ల క్రితం మొదటిసారి ఈ ఇంటికి వచ్చింది. వచ్చిన రోజు సాయంత్రమే మాధవ్ తనని హైద్రాబాదు తీసుకుని వెళ్లిపోవటం జరిగింది. తరువాత వరుసగా పిల్లలు పుట్టటం, మాధవ్‌కి ప్రమోషన్ రావటంతో ఉద్యోగబాధ్యతలు ఎక్కువవ్వటం, తను కూడా బొటిక్ ప్రారంభించటంతో ఊపిరి సలపని బాధ్యతల మధ్య ఎటూ వెళ్లడానికి వీలులేని పరిస్థితైపోయింది తమది. మధ్యలో ఒకటి రెండు సార్లు అత్తమామలే హైద్రాబాద్ వచ్చారు.

మొదటిసారిగా ఇల్లంతా పరిశీలనగా చూసింది హరిత. ఐదు గదుల పెంకుటిల్లు అది. వంటిల్లు, పూజగది, హాలు, దానినానుకుని మామగారి గది, అతిథుల కోసం ముందు గది. ఎక్కడికక్కడ నీట్‌గా సర్దిన సామానుతో పొందికగా, పరిశుభ్రంగా వుంది ఇల్లు. ఇంటిచుట్టూ కొంతమేర గచ్చు వేయించి మిగిలిన మట్టి నేలలో ముందువైపు కొబ్బరి చెట్లూ, పూలమొక్కలూ, వెనుకవైపు అరటి, జామ, వేప, మందారం, నందివర్ధనం చెట్లు పెంచారు.

''అమ్మా! హరితా.. దొడ్లో పొయ్యి వెలిగించి వేడినీళ్లు పెట్టాను. నువ్వూ, మాధవ్, పిల్లలూ స్నానాలు చేసిరండి టిఫిన్ చేద్దురుగాని'' అంది శాంతమ్మ. స్నానాలు అయ్యాక వేడి వేడి పొంగలి, కొబ్బరి చట్నీతో వడ్డిస్తే అందరూ ఎంతో ఇష్టంగా మళ్ళీ మళ్లీ వేయించుకుని తిన్నారు.

పొలం నుండి మధ్యాహ్నం భోజనానికని ఇంటికి వచ్చిన అచ్యుతరామయ్య కాళ్లు కడుక్కుంటూ మాధవ్ వాళ్లని చూసి '' ఏరా, ఇన్నాళ్ళకి గుర్తొచ్చామా మేము నీకు?'' కొంచెం నిష్ఠూరంగా, ఇంకొంచెం ఆనందంగా అన్నాడు.

''సర్లెండి మీ నిష్ఠూరం, ముందు మీ మనవలని చూడండి'' అంది శాంతమ్మ ఆయనకి తువ్వాలు అందిస్తూ. దూరంగా నిలబడి కొత్తగా, మొహమాటంగా చూస్తున్న మనవల్ని గమనించి, ''ఏంరా,



తాతయ్యని గుర్తుపట్టలేదా? ఇలా రండి'' అంటూ పిలిచేటప్పటికి ''తాతయ్యా!'' అంటూ పిల్లలిద్దరూ ఆయన దగ్గర చేరారు. ఆయన భోజనం చేస్తున్నంతసేపూ దగ్గరే కూర్చుని వాళ్ళ స్కూలు విశేషాలు చెప్పసాగారు స్వరాళీ, విరించి. ఆయన కూడా వాళ్ళ చదువూ, మార్కుల గురించి ఎంతో ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం తాతగారితో కలిసి పూలమొక్కలకీ, చెట్లకీ నీళ్ళు పోసారు పిల్లలిద్దరూ. ''మాకిలా మొక్కలు వేసుకోవటానికి చోటే లేదు తాతయ్యా'' దిగులుగా అన్నాడు విరించి.

''పోన్లేరా, ఇక్కడున్నాయిగా మొక్కలు'' ఉత్సాహంగా అంది స్వరాళి.

సన్నజాజి పందిరి కింద నిలబడి మొగ్గలు కోస్తున్న హరిత, శాంతమ్మ వాళ్ళ మాటలు వింటూ నవ్వుకొన్నారు. అరవయ్యో పడిలో పడుతున్న అత్తగారూ, దానికి దాటబోతున్న మామగారుకూడా ఈ వయసులో ఇంత ఆరోగ్యంగా తిరగడం చాలా ఆశ్చర్యాన్ని, సంతోషాన్ని కలిగించింది హరితకి. అదే మాట అత్తగారితో అంటే ఆవిడ ''పిచ్చిపిల్లా! కాలానుగుణంగా నడిచే జీవితాలు మావి. ఆ సూర్యుడితో పాటు లేస్తాం. సూర్యాస్తమయానికి పని ముగించేసుకుంటాం. ఆరోగ్యానికీ ఆహార నియమాలకీ ప్రాధాన్యం ఇస్తాం. కానీ కాలానికి ఎదురీదే బ్రతుకులు మీవి. కాలం కన్నా వేగంగా పరిగెట్టటానికి ప్రయత్నించి, అశాంతినీ, అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు మీరు. మీరు కూడా మాలా ఉంటే ఎంతో ఆనందంగా, ఆరోగ్యంగా ఉండగలరు''

''కానీ మాకింత ప్రశాంత జీవనం ఎలా దొరుకుతుందత్తయ్యా, ఈ పోటీ ప్రపంచంలో పరిగెత్తక తప్పదాయె'' అంది హరిత.

''నువ్వన్నట్లుగా మీ జీవన విధానం పూర్తిగా మార్చుకోవటం సాధ్యం కాని మాట నిజమే కానీ నీకున్న పరిధిలోనే ప్రశాంత జీవనానికి కృషి చెయ్యి''

అత్తగారి మాటలు ఆమెలో కొత్త ఆలోచనలను రేపాయి. తాను కట్టిన సన్నజాజి మాలను హరిత జడలో తురుముతూ ''తరువాత తీరిగ్గా ఆలోచిద్దువుగానీ, పిల్లలకు అన్నాలు పెడదాం రా'' అని శాంతమ్మ అనటంతో హరిత లేచింది.

మాధవ్‌కి సొంత యింటిలో ఆరుబయట వెన్నెల్లో వేడి వేడి అన్నంలో ఆకాకరకాయ వేపుడు, కందిపచ్చడి, గుమ్మడికాయ పులుసు కలుపుకుని తింటుంటే స్వర్గమే దిగివచ్చినట్లు ఉంది. హరిత, పిల్లలు కూడా అలా వెన్నెల్లో భోంచేయటాన్ని ఎంతో ఇష్టపడ్డారు. సన్నజాజి పందిరి దగ్గర మంచం వేయించుకుని తాతయ్య పక్కన పడుకుని కథలు చెప్పించుకుని వింటూ నిద్రపోయారిద్దరూ పిల్లలు. అప్పుడు వాళ్ళ ముఖాలలో నిండిన సంతృప్తిని గమనించారు హరితా, మాధవ్.

మర్నాడు వేణుగోపాల స్వామి ఆలయానికి వెళ్లారందరూ. గుడి అంతా గచ్చు నేలతో శుభ్రంగా వుంది. పక్కనే కోనేరు. గాలికి ఊగే ధ్వజ స్తంభం గంటలు. గోపురం మీద వాలిన పావురాలు. దూరంగా కొండల వెనకనుంచి అస్తమిస్తున్న ఎర్రని సూర్య బింబం. నిర్మలమైన మనస్సుతో తనివి తీరా దైవదర్శనం చేసుకుని వచ్చారు మాధవ్, హరిత. ''చూసావా హరితా! ఇక్కడెంత ప్రశాంతంగా దైవదర్శనం చేసుకున్నామో! మైకుల్లో పాటల హోరు లేదు, గంటల కొద్దీ క్యూలో నిలబడవలసిన అవసరం లేదు, దేవుడికి సరిగ్గా దండం కూడా పెట్టుకోనివ్వకుండా తరిమేసే పూజారులులేరు. ఇలా ఉంటేనే నాకు గుడికి రావాలనిపిస్తుంది'' అవునన్నట్లుగా తలూపింది హరిత. అప్పుడప్పుడు విన్పించే గంటల సవ్వడి తప్పితే ఇంకే హంగూ, ఆర్భాటం, గందరగోళం లేని ఆ గుడి హరితకు కూడా నచ్చింది. పిల్లలు గుడిమంటపం మెట్ల మీద ఆడుకున్నారు. తరువాత కోనేటి దగ్గరకు పరిగెత్తారు. ''జాగ్రత్తరా! పిల్లలూ'' అంటూ శాంతమ్మ వారి వెనకాలే వెళ్లింది. చిన్నతనంలో తండ్రి ఆ కోనేటిలో ఈది, కలువపూలు తెచ్చుకున్న వైనాన్ని నాయనమ్మ ద్వారా విన్న పిల్లలు తమకూ అలా కలువ పూలు తెచ్చిపెట్టమని గొడవ చెయ్యటంతో, మాధవ్ కోనేటిలోకి వెళ్లి కలువపూలు కోసి తెచ్చాడు.

ఆరోజు ఉదయమే పక్షుల కిలకిలా రావాలతో గుడిలోనుండి వినిపించే సుప్రభాతంతో ఆరుగంటలకే మెలకువ వచ్చేసింది మాధవ్‌కి. తూర్పుదిక్కున అప్పుడే ఉదయిస్తున్న బాల భానుబింబం ఆహ్లాదకరంగా ఉంది. కొంచెం పొద్దెక్కాక, హరితను, పిల్లల్ని తీసుకుని పొలం చూడడానికి బయలుదేరాడు మాధవ్. స్వరాళి విరించి హుషారుగా చేలగట్లమ్మట పరుగులు తీసారు. వీళ్లనుచూసి అచ్చుత రామయ్య కొబ్బరిబోండాలు దింపించాడు. కొబ్బరి నీళ్ళు, తియ్యగా చల్లగా ఉండటంతో పిల్లలు నాలుగేసి బొండాలు తాగేసారు. అక్కడనుండి మామిడి తోటలోకి నడిచారు. విరగగాసిన మామిడికాయల బరువుతో బాగా వంగిన చెట్ల కొమ్మలను చూస్తుంటే ''తరువులతిరస ఫలభారనురుత'' అంటూ తాను చిన్నప్పుడు చదువుకున్న పద్యం గుర్తొచ్చింది మాధవ్‌కి. ''తోటలో తిరిగి అలసిపోయారు పిల్లలు, వాళ్లకి పెట్టండి'' అంటూ శాంతమ్మ స్టీలు డబ్బాల్లో సర్దిన పులిహోర, కజ్జికాయలు, చెగోడీలు, పూతరేకులు అందరూ ఎంతో ఇష్టంగా తిన్నారు. తిరిగి వస్తుంటే, పంటచేల పక్కన పారుతున్న పిల్లకాలువలను, దానిలోని బాతులను చూసి విరించి, స్వరాళి గంతులు వేసారు. ఆ పైరగాలినీ, మట్టి వాసననీ మాధవ్ గుండెలనిండా ఎంతో మక్కువగా పీల్చుకున్నాడు.

మరుసటి రోజు ఉదయం స్నానాలు, టిఫిన్లూ కాగానే పిల్లలను ఊళ్ళోకి తీసుకెళ్లాడు మాధవ్. తను చదువుకున్న బడి, పంచాయితీ ఆఫీసు, హెడ్మాష్టరుగారి ఇల్లు పిల్లలకి చూపించి, తన చిన్నప్పటి సంగతులన్నీ వాళ్లకి చెప్పాడు మాధవ్. తిరిగి వస్తూంటే దారిలో ఒక ముసలిరైతు చూపు సరిగ్గా కనబడక కాబోలు, కళ్లకు పైన చేయి అడ్డంగా పెట్టుకుని వాళ్లకేసి పరకాయించి చూస్తున్నాడు. మాధవ్ అతన్ని గుర్తుపట్టి ''ఏం వీరయ్యతాతా! బాగున్నావా?'' అన్నాడు. ''ఏమిటీ! మా మాధవ్ బాబేనా? ఎలా ఉన్నావు? వీళ్లు నీ పిల్లలేనేంటి బాబూ? రత్నాల్లాగున్నారు. అమ్మగారు రాలేదా?'' అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు వీరయ్య. మాధవ్ నవ్వుతూ ఓపిగ్గా అతని ప్రశ్నలకు సమాధానం చెప్పాడు. అతని కుటుంబం గూర్చి అడిగి తెలుసుకున్నాడు. గోదావరిలో పడవలను చూసి పిల్లలు ఎక్కుతామని సరదా పడితే వాళ్లని పడవలో అవతలి ఒడ్డుకు తీసుకెళ్లి మళ్లీ తీసుకొచ్చాడు.

పిల్లలు పడవలో కూర్చున్నప్పుడు వంగి నీళ్లలో చేతులు పెట్టి ఒకరిపై ఒకరు నీళ్లు చల్లుకుంటూ అల్లరి చేస్తుంటే తానూ వాళ్లతో సమంగా అల్లరి చేసాడు. తండ్రి అలా చేస్తుంటే వాళ్లకి ఎంతో సంతోషంగా అన్పించింది. ఇంటికి వచ్చి భోజనాలు చేసాక, శాంతమ్మ పిల్లలకు కొబ్బరాకులతో బూరాలు, బొమ్మలు, వాచీ చేయడం నేర్పించింది. తాము చిన్నప్పుడు ఆడుకునే ఏడురాళ్ల ఆటను, గోళీకాయలాటను పిల్లలకు నేర్పాడు మాధవ్. తన్నుతాను మరచిపోయి, పిల్లలతో తానూ ఒక చిన్నపిల్లాడిలా మారిపోయి ఆడుతున్న మాధవ్‌ను చూస్తుంటే శాంతమ్మకి మాధవ్ బాల్యం గుర్తుకొచ్చి ఆనందంతో కళ్లు చెమర్చాయి. వాళ్ల ప్రయాణం మర్నాడేనన్న సంగతి గుర్తుకొచ్చి ఏమిటో బెంగగా అన్పించింది ఆవిడకు.

''ఒరేయ్ మాధవ్! మళ్లీ ఎప్పుడొస్తార్రా. వస్తానొస్తానంటూనే పదేళ్లకు ఊడిపడ్డావు. అలాగంటే కుదరదు. ఏడాదికొకసారైనా ఖచ్చితంగా కోడల్నీ మనవల్నీ నాకు చూపించాలి'' అంది శాంతమ్మ.

అచ్యుతరామయ్య కూడా మాధవ్ ఏమంటాడోనని ఆత్రంగా చూస్తున్నారు. ''తప్పకుండా అమ్మా! మేముకూడా మిమ్మల్నీ, ఈ ఊరినీ చాలా మిస్ అవుతున్నాం. ఇక ఇక్కడినుండి ఏడాదికొకసారైనా వస్తాం మేము'' తల్లి భుజాల చుట్టూ చేయి వేసి చెప్పాడు మాధవ్.

ఆరోజు రాత్రి 9.30కి మాధవ్ వాళ్ల ట్రెయిన్. ఆ ఊళ్లో రైల్వే స్టేషన్ లేకపోవటంతో పక్కనే ఉన్న

**విరగగాసిన మామిడికాయల బరువుతో బాగా వంగిన చెట్ల కొమ్మలను చూస్తుంటే ''తరువులతిరస ఫలభారనురుత'' అంటూ తాను చిన్నప్పుడు చదువుకున్న పద్యం గుర్తొచ్చింది మాధవ్‌కి. ''తోటలో తిరిగి అలసిపోయారు పిల్లలు, వాళ్లకి పెట్టండి'' అంటూ శాంతమ్మ స్టీలు డబ్బాల్లో సర్దిన పులిహోర, కజ్జికాయలు, చెగోడీలు, పూతరేకులు అందరూ ఎంతో ఇష్టంగా తిన్నారు.**

పట్టణం వెళ్లి అక్కడ నుండి బయలు దేరాలి. పట్ట ణానికి వెళ్లడానికి రిక్షాలున్నాయి. ఆటో కావాలని కబురంపితే వస్తుంది. కానీ మాధవ్ సరదాగా ఎడ్ల బండిలో వెళదామని అన్నాడు. పిల్లలు కూడా ఉత్సాహంగా ఒప్పుకున్నారు. కొంచెం ముందుగా బయలుదేరితే ట్రైన్‌కి టైము అయిపోతుందని కంగారు పడక్కర్లేకుండా నెమ్మదిగా వెళ్లవచ్చని, ఎనిమిది గంటలకే బండి కట్టించాడు అచ్యుతరామయ్య.

బయలుదేరి వస్తుంటే శాంతమ్మ, పట్టుచీర, జాకెట్టు, పసుపు కుంకుమ పొట్లాలతో బొట్టుపెట్టి ఇచ్చింది హరితకి. అంతేగాక ''మాకు కూతురైనా, కోడలైనా నువ్వే. ఈ ముసలి వాళ్లని మర్చిపోకుండా చూసి పోతూండండమ్మా'' అని ఆవిడ అంటుంటే హరితకు కళ్లమ్మట నీళ్లు ఆగలేదు. నిజంగా కన్నతల్లి కూడా తన కూతురునింత బాగా చూసుకోదేమో అన్నట్లుగా శాంతమ్మ తన ప్రేమాభిమానాలతో హరితను ముంచెత్తింది. అందుకనే హరిత ''అత్తయ్యా! నేను కనుక మిమ్మల్ని మరచిపోతే మా అమ్మానాన్నల్ని మరచిపోయినట్లే'' అంది. ''పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోండి'' అంటూ ఆవిడ హరిత భుజాల చుట్టూ చేయి వేసి పొదివిపట్టుకుని బండిదాకా తీసుకు వచ్చింది. బండికట్టే రంగయ్య సామానంతా బండి క్రింది భాగంలో సర్దేసాడు. పిల్లల్ని లోపలికి ఎక్కించి హరిత, మాధవ్ బండి చివర కూర్చున్నారు.

''మాకు కూతురైనా, కోడలైనా నువ్వే. ఈ ముసలి వాళ్లని మర్చిపోకుండా చూసి పోతూండండమ్మా'' అని ఆవిడ అంటుంటే హరితకు కళ్లమ్మట నీళ్లు ఆగలేదు. నిజంగా కన్నతల్లి కూడా తన కూతురునింత బాగా చూసుకోదేమో అన్నట్లుగా శాంతమ్మ తన ప్రేమాభిమానాలతో హరితను ముంచెత్తింది. అందుకనే హరిత ''అత్తయ్యా! నేను కనుక మిమ్మల్ని మరచిపోతే మా అమ్మానాన్నల్ని మరచిపోయినట్లే'' అంది.

* * *

గోదారి గట్టమ్మట బండి సాగిపోతోంది. పౌర్ణమి రాత్రి కావడంతో వెన్నెల పుచ్చపువ్వులా కాస్తోంది. అప్పుడప్పుడూ రివ్వుమంటూ దూసుకొచ్చే చల్లటి గాలి శరీరాన్ని ఆప్యాయంగా స్పృశించి పలుకరించి వెళుతోంది. హరిత సంతృప్తితో నిండిన భర్త ముఖాన్ని ముచ్చటగా చూస్తోంది. మండుటెండలో తిరిగి తిరిగి అలసిపోయిన తరువాత చల్లటి మంచి నీళ్లు తాగి సేద తీరినట్లుగా ఉంది అతని ముఖం.

''ఈవారం రోజులూ చాలా బాగా గడిచాయి కదండీ'' అంది హరిత అతన్ని కదిలిస్తూ.

''అవును హరితా! పచ్చని ప్రకృతికి దూరంగా కాంక్రీటు భవనాల్లో, ఏసి రూముల్లో జనారణ్యంలో మరమనుషుల్లా, సంపాదించే యంత్రాల్లా బ్రతుకుతున్నాం మనం. కానీ ఈ ప్రకృతిలో మనం కూడా ఒక భాగంగా మసలితే ఎంత ఆనందంగా ఉందో కదా!'' బండికి కట్టిన ఎడ్లమెడల్లో మువ్వల సవ్వడి తప్ప, మరింకే శబ్దమూ వినిపించని ఆ రాత్రి వేళ మంద్రగంభీరంగా వినిపిస్తున్న మాధవ్ గొంతు ఎంతో వినసొంపుగా ఉంది హరితకు.

సుందర ప్రకృతితో మమేకమైనందువల్ల కలిగిన భావోద్వేగంతో అతని కళ్లు ఆనందాన్ని వర్షిస్తుంటే, వెన్నెలే అతని కన్నుల నుండి కురుస్తున్నట్లు దానిలో తాను తడిసి ముద్దయి పోతున్నట్లు మధురమైన అనుభూతి కలిగింది హరితకి. ఆ అనుభూతి మాయమయి పోకుండా ఇలాగే పదిలంగా ఉండాలంటే దానికి ముందు ఏమేమి చేయాలో ఆలోచిస్తూ కళ్లు మూసుకుని మాధవ్ భుజం మీద తల ఆన్చింది హరిత. వారిరువురినీ ఆశీర్వదిస్తున్నట్లుగా ఆ హిమకరుడు వారిపై వెన్నెల వాన కురిపిస్తున్నాడు.

★

## స్పీడ్‌గర్ల్

డ్రీమ్‌గర్ల్ హేమమాలినిని ప్రేమలోకి దించడానికి ఎందరో ప్రయత్నించారుకానీ, హేమ ఎవరి బుట్టలోనూ, పడలేదు. దీనికి కారణం ఆమె తల్లి జయాచక్రవర్తి కవచంలా హేమాకి వుండేది. చివరికి హేమమాలిని ప్రేమను ధర్మేంద్ర పొందగలిగాడు. ఇప్పుడు కాలం మారింది. ఈషాను కట్టడి చేయడం హేమ వల్ల కావడం లేదు. కేర్‌ఫ్రీగా లవ్ చేసిపడేస్తోంది ఈషా. కొత్తగా ఫ్రాబ్‌తో లవ్ నడుస్తోంది. వీళ్ళిద్దరితో 'ఆఖిర్' సినిమాని విక్రమ్‌భట్ తీస్తున్నాడు. గోవాలో షూటింగ్ జరుపుకుంటోంది. అయితే కారణం తెలియదుగానీ. ఈషా కెమెరా ముందు ప్రేమ నటిస్తూ, షాట్ ఓకే కాగానే అఫ్రాబ్ వైపు కూడా చూడకుండా వెళ్ళిపోతోంది. వీళ్ళిద్దరికి చెడితే తన సినిమా చెడుతుందని భట్‌కి టెన్షన్!

